


# కోడెత్రాచు

డాక్టర్. ఆర్కే

బెల్లం చుట్టు ఈగల్లా రాయుడు ఇంటి చుట్టుజనం... జనం... ఇద్దరు, ఖాకీ డ్రస్సు వాళ్లతో సహా రాయుడు నౌకరీ చేసేవాళ్ళు సయితం జనాల్ని వక్కకునెట్టుతున్నారు.

గ్రామ జనాభా అంతా అక్కడే ఉన్నట్టుంది. పిల్లలు, యువకులు, పెద్దలు, వృద్ధులు ఆడ, మగా తేడా లేకుండా 'నేనంటే నేను' అన్నట్లు ముందు వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు.

మంగమ్మ.

"ఏం గాదు. గానీ.. ఓ మాత్ర వేయాలి... యింట్లో వుందో లేదో... చూడాలి.. వుంటే యిస్తానురా.." అన్నాడు బయలుదేరుతూ రాయుడు. అనుసరించింది మంగమ్మ.

జరిగిపోయింది. అందువల్ల నెల రోజుల నుంచి ఇంటి పాటునలేను" అంటు తన గురించి చెప్పాడు రాయుడు.

"అంత రాముడు నెప్పినాడు సామీ" అన్నాడు పావన్న.

"పాములాట మానుకున్నావా?" అన్నాడు రాయుడు.

"జీవనం వాటితోనే సామీ...కులవృత్తి.. ఎలా మానుకుంటానుసామీ.. ఏదో ఆ పాములతోనే జీవనం సాగిత్తాండా" అన్నాడు పావన్న.

"అదేలే... ఎవరి కులవృత్తి వారిది. అందుకే ఓ కవి అన్నాడు. కులవృత్తికి సాటురాదు గువ్వల చెన్నాయని" అంటు వివరించాడు రాయుడు.

అర్థంగాని పావన్న ఏం మాట్లాడలేదు.

"మా సినిమాలో ఓ పాముతో పనుంది. నీ దగ్గర చనువుగా ఉన్న పాముంటే తెస్తావా?" అడిగాడు రాయుడు.

"ఒకటేమిటి నాల్గు పాములున్నాయి సామీ" అన్నాడు పావన్న.

"వాటితో ఏం అపాయం లేదు గదా?" అడిగాడు అనుమానంగా రాయుడు.

"అవేం జేత్తాయి సామీ. దాంట్ల కోరలు తీసేసినా... మీద బడినా ఏం జేయలేవు" అన్నాడు పావన్న.

"ఇదిగో!ఈ వంద ఉంచు" అన్నాడు రాయుడు.

ఆశ్చర్యంగా చూశాడు పావన్న. వంద రూపాయల నోటు... అదే ఆశ్చర్యం...." ఆకు రాలని ఈతాకు రాలిపోతుంది. ఇది కాలం మహిమా" ఆలోచించుకుంటూ "ఎందుకు సామీ" అన్నాడు పావన్న.

"ఫర్వాలేదుంచు. షూటింగ్ తర్వాత ఇంకో వంద ఇస్తాలే" అన్నాడు రాయుడు.

"తీసుకో... పావన్న... తీసుకో" అన్నాడు రాయుడు పాలేరు రాముడు.

మారు మాట్లాడకుండా వంద కాయితం అందుకొని కళ్ల కద్దుకొని జేబులో పెట్టుకున్నాడు.

"సరేలే ఇక వెళ్ళు నాలుగు రోజుల్లో దాన్ని ఇంకా చనువు చేసుకో... నీవు చెప్పినట్లు వినాలి" అన్నాడు రాయుడు.

"అలాగే సామీ... వత్తా... దండాలు" అంటూ బయలుదేరాడు పావన్న.

**********

"ఏమే... ఇందా... ఇవి తీసుకపో" అరిచాడు నడనలోకి వెళ్ళిన పావన్న. వంట దగ్గర నుండి చెమట తుడుచుకుంటు వచ్చి చూసింది మంగమ్మ. కోడిగ్రుడ్లు పొట్లాలు, కోడి... "ఏంది మావా ఇదంతా?" ఆశ్చర్యంగా అంది మంగమ్మ.

"ఇదిగో ఇది కోడి, మసాలాలు, పిండి, నూని ఇవి మనకు... ఇవి గుడ్లు, పాలు ఇవి పాములకు" అన్నాడు బీడి అంటిస్తూ పావన్న.

"ఏందిదంతా దరబారు సేసేత్తన్నావు" అంది మంగమ్మ. "అవునే దరబారే... వువరాగా నూర్రుపాయిలు వచ్చినాయి. అందుకే మనందరికి వండగ... పిల్లగాడేడీ" అన్నాడు పావన్న.

జడ్జి: ఏమయ్యా పట్టపగలు తెరిచి ఉన్న ఇంట్లో దూరి దొంగతనం చేశావు... కష్టపడి సంపాయించుకు బ్రతుకొచ్చుగా?

ముద్దాయి: ఈసారికి క్షమించండి.... ఇకపై ఎత్తయిన మేడ ఎన్నుకొని పైకెక్కి, కిటికీ ఊచలు వంచి, బీరువా తాళం పగలగొట్టి దొంగిలిస్తానండి!

జె. ఈశ్వర్, దుగినపెల్లి.

రాయుడు ఇంటిలోనికి మంగమ్మ వెళ్ళగానే తలుపేశాడు రాయుడు. పులి ముందు బెదరిపోయిన లేడిలా చూసింది మంగమ్మ. "చూడు మంగీ! నీవు బీదదానివయినా... చాలా అందమయిన దానివి. అందులోను వర్షంలో తడిసిన నీ అందం గురించి చెప్పాలంటే నేను కవిని గాకపోతిని. నీ కన్నకొడుకు నీకు దక్కాలి. నీపై నాకున్న మోజుతీరాలి. ఎక్కువ టైం లేదు. నీ కొడుక్కి తొందరగా మందెయ్యాలి. ఆలస్యం అమృతం విషం అన్నారు పెద్దలు. నీ కొడుకు పోతే అదే కొడుకు దొరకడం జరగని పని. నీవు కాదంటే నీలాంటి వారెందరో నాకు లభించగలరు. అయినా బలవంతం లేదు. నీకిష్టమయితేనే... వైద్యం..." అంటూ మంగమ్మపై చేయి వేశాడు. మంగమ్మ శరీరంపై జెర్రులు ప్రాకినట్లయింది. పది తలల రావణుడు తన ముందు వికటంగా నవ్వుతున్నట్లుంది. చీదరించి చేయి విడిపించుకోవాలనుకుంది. వెంటనే స్పృహ లేని తన బిడ్డడు కళ్ళ ముందు తిరగసాగాడు. ప్రతిఘటించలేకపోయింది. పులి వెంబడి లేడిలా నడచింది.

★ ★

"ఏందే యెల్లి తొందరగా వంట సెయ్యమంటే అలా కూకున్నావు" అన్న పావన్న మాటలతో ఈ లోకంలో పడింది మంగమ్మ.

వంట పూర్తిగా తయారయింది. పావన్న కోసం ఎదురు చూస్తూంది.

పాము తల పావన్న చేతిలో బిగుసుకుంది. పాము మొత్తం పావన్న చేయిని చుట్టుకుంది. పావన్నను చూసి "యిదెక్కడ సిక్కింది" అడిగింది మంగమ్మ. "రాయుడుగారి తోటలో గాని, ఆ నూలు దారం తీసుకో దీ నెమ్మ బలే పొగరుగా ఉంది" అన్నాడు పావన్న ఓచోట పాకముందు కూర్చుంటూ.

మంగమ్మ నూలు దారం తెచ్చి ఇచ్చింది. పాము మూతికి బిర్రుగా చుట్టి వదిలాడు. అది ప్రాకుతూ బయలుదేరింది. వెళ్ళి తోకను పట్టుకున్నాడు. కోపంగా పావన్న ముందు తిరగబడింది. అయినా నోరు తెరువలేక ఏం చేయలేక చేయికి చుట్టుకుంది.

ఓ ఖాళీ బుట్ట తీసుకొని అందులో వేసి "దీని దగ్గిరకెల్లద్దు... మంచి వయసులో ఉంది నాగు. దీని యవ్వారం నే జూసుకుంటాను గాని తక్కిన వాటికి పాలు, గుడ్లు యేత్తాండు" అన్నాడు బుట్టను వక్కన ఉంచుతూ.

"సరేగాని తిందువురా" అంది మంగమ్మ. "పిల్లగాడేడీ" అన్నాడు చెంబందుకుంటూ పావన్న. "వయివేటుకు పోయినాడు. యింగా రాలే" అంది వడ్డిస్తూ మంగమ్మ.

★ ★ ★

రాయుడు ఇంటిముందు జనాల్ని పోలీసులు కంట్రోలు చేస్తున్నారు.

రాయుడు ఇంటిలో సినిమా షూటింగ్.

"సెట్ ఓకేనా" అరిచినట్లు అన్నాడు డైరెక్టర్. "ఆఁ ఓకేసార్" అన్నాడు అసిస్టెంట్.

రాయుడుగారు మంచంపై పడుకున్నాడు. "ఈ సీను అయిపోతూనే పాము కాటు పడ్డ నా బుగ్గపై హీరోయిన్ ముద్దెట్టుకుంటుంది" [విషం దీయును] అనుకుంటున్నాడు రాయుడు.

"పామాయన ఉన్నాడా" డైరెక్టర్ అరుపు.

"ఎస్.ఎస్. సార్" అసిస్టెంట్ బదులు.

"కెమెరా" అరిచాడు డైరెక్టర్. "రెడీ సార్" కెమెరామెన్ బదులుగా అంటున్నాడు.

డైరెక్టర్ వెళ్ళి రాయుడిగారికి కొన్ని సూచనలు, పావన్నకు కొన్ని సూచనలు ఇచ్చి వచ్చి "స్టార్ట్ కెమెరా" అన్నాడు. "రన్నింగ్ సార్" అన్నాడు కెమెరామెన్.

"వన్... టు... త్రీ... యాక్షన్" అన్నాడు డైరెక్టర్...

గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు విలన్. పైనుండి పాము మంచంపై పడింది. బుసలు కొడ్తు పడగ విప్పి లేచింది. నిద్రలో ఇటుగా కదిలాడు విలన్. బుసకొట్టి నాగు విలన్ బుగ్గలపై కాటేసింది.

"అమ్మో" అంటూ అరిచాడు విలన్. పాము వెళ్ళిపోతూంది. మంచంపై అటూ ఇటూ దొర్లి మంచం క్రింద పడి దొర్లుతున్నాడు విలన్.

"సూపర్... సూపర్ ఆక్షన్... రైట్ సార్... రైట్... ప్రొసీడ్" ఆనందంగా అరుస్తున్నాడు డైరెక్టర్. నీటుగా టేక్ చేస్తున్నాడు కెమెరామెన్.

అటూ ఇటూ దొర్లుతూ ఆగిపోయాడు విలన్. "కట్" అన్నాడు డైరెక్టర్.

"సూపర్ సార్... మీ ఆక్షన్ బ్రహ్మాండం... ఎంత నాచురల్... అంటే చెప్పలేను" అంటూ వెళ్తున్నాడు విలన్ దగ్గరకు డైరెక్టర్.

"మావా... పామును అలా వదిలేస్తే ఎలా... జనంలోకి పోయింటే చంపేస్తురు" అంటూ మంగమ్మ పామును తెచ్చి ఇచ్చింది పావన్నకు. బుట్టలో వేశాడు పామును.

కదలలేదు... మెదలలేదు... విలన్. చేయి పట్టి చూసి ముక్కు దగ్గర చేయిపెట్టి చూసి "ప్రాణం ఉంది. ఏమయింది" అంటూ, "సార్... సార్" అంటూ లేపారు. నోటివెంట నురగ వస్తూంది. మెడ నిల్వలేదు.

"రియల్ స్నేక్ బైట్ అయినట్లుంది. వెంటనే హాస్పిటల్ వెళ్ళాలి" డైరెక్టర్ అరిచాడు. వెంటనే కారులో వెళ్ళిపోయారు.

"దీని కోరలన్నీ తీసేసినా... ఎలా జరిగింది" పావన్న ఆలోచించుకుంటున్నాడు. కొత్త త్రాచు మారిన సంగతి, దాని కాటు పడిన విషయం మంగమ్మకు తప్ప ఎవ్వరికీ తెలీలేదు. సాయంకాలం వార్తలలో "కోడెత్రాచు, నిర్మాత, నటుడు షూటింగ్‌లో ప్రమాదవశాత్తు మరణించారు" అన్న వార్త అన్ని రేడియోలలో వినబడింది. ఊరందరితో పాటు పావన్న కూడా "అయ్యో పావం" అనుకున్నా మంగమ్మ మాత్రం మహా సంతోషంగా ఉంది. ★